సాక్షి
చిత్తూరు
శుక్రవారం, 9, జూన్, 2023



నడిరోడ్డుపై కారు దగ్ధం

చెన్నై నుంచి తిరుమలకు బయల్దేరిన కారులో మంటలు చెలరేగి దగ్ధమైన సంఘటన నగరి మండలంలో చోటుచేసుకుంది. -8లో



వరసిద్ధుని సాక్షిగా పచ్చ కుట్ర

ఎమ్మెల్యేను అడ్డుకునేందుకు కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి సాక్షిగా పచ్చనేతల కుట్రలకు తెరలేపారు. -8లో

	గరిష్టం	కనిష్టం
చిత్తూరు	38	27
తిరుపతి	39	27
తిరుమల	36	23
గూడూరు	42	30
నగరి	41	28

న్యూస్‌రీల్

రేపు జెడ్పీ సమావేశం

చిత్తూరు కార్పొరేషన్ : చిత్తూరు జిల్లా కేంద్రంలోని జెడ్పీ సమావేశ మందిరంలో ఆదివారం జెడ్పీ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. ఈ మేరకు గురువారం జెడ్పీ సీఈవో ప్రభాకర్‌రెడ్డికి కలెక్టర్ పలు సూచనలు ఇచ్చారు. శనివారం ఉదయం నిర్వహించే ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధి సర్వసభ్య సమావేశానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఉప ముఖ్యమంత్రి కె.నారాయణస్వామి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖామంత్రి కె.వి.ఉషా శ్రీ చరణ్, రాష్ట్ర అటవీ, విద్యుత్, పర్యావరణ శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక, యువజనాభివద్ధి శాఖ మంత్రి ఆర్.కె.రోజా, రాజంపేట, చిత్తూరు, తిరుపతి ఎంపీలు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, ఎన్.రెడ్డెప్ప, ఎం. గురుమూర్తి, జెడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, శాసనమండలి, శాసన సభ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు సమావేశానికి విచ్చేస్తారన్నారు. అధికారులందరూ హాజరుకావాలని ఆదేశించారు.

వాయిదా పడిన ఎన్నికలు

చిత్తూరు కార్పొరేషన్: జిల్లాలోని 3 మండలాల్లో ఖాళీగా ఉన్న ఎంపీపీ, వైస్ ఎంపీపీ, కో–ఆప్షన్ మెంబర్ల ఎంపిక గురువారం కోరం లేక వాయిదా పడింది. ఇప్పటికే పలుమార్లు రామకుప్పం, చిత్తూరు రూరల్ ఎన్నిక నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ఎన్నుకోవాలని సంబంధిత ఎంపీటీసీ సభ్యులకు వారం ముందు సమాచారం ఇచ్చారు. ప్రత్యేక సమావేశాలకు ఎంపీటీసీ సభ్యులు రాకపోవడంతో కోరం లేక ఎన్నిక వాయిదా పడింది. విజయపురం వైస్ ఎంపీపీ స్థానానికి ఎన్నిక మొదటిసారి వాయిదా పడటంతో శుక్రవారం మరోసారి సమావేశం నిర్వహించనున్నట్లు జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. వాయిదా పడిన పదవులకు సంబంధించి కలెక్టర్ ద్వారా రాష్ట్ర ఎన్నికల సంఘానికి అధికారులు నివేదిక పంపనున్నారు.

'గోరుముద్ద' సరుకులు తీసుకెళ్లండి

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా రేషన్ షాపులకు చేరిన జగనన్న గోరుముద్ద పథకం సరుకులు ఆయా హెచ్‌ఎంలు ఈ నెల 9వతేదీ శుక్రవారం సాయంత్రం లోపు తీసుకెళ్లాలని డీఈవో విజయేంద్రరావు తెలిపారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని అన్ని సర్కారు బడుల్లో జగనన్న గోరుముద్ద పథకం అమలుకు ఫ్లోరిఫైడ్ బియ్యం, రాగి, జాంగ్రి పౌడర్ సంబంధిత రేషన్‌షాపులకు ప్రభుత్వం సరఫరా చేసిందన్నారు. వాటిని ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు తప్పనిసరిగా తీసుకెళ్లి ఐఎంఎంఎస్ యాప్‌లో వివరాలను అప్‌డేట్ చేయాలని సూచించారు. ఈ నెల 12వ తేదీన బడులు పునఃప్రారంభం అవుతున్నందున మధ్యాహ్న భోజన పథకానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ ప్రక్రియను డీవైఈవోలు, ఎంఈవోలు పర్యవేక్షించాలని చెప్పారు.

మర్యాదగా మాట్లాడండి

– అనంతపురం రేంజ్ డీఐజీ అమ్మిరెడ్డి



ఎస్పీతో కలిసి మాట్లాడుతున్న డీఐజీ అమ్మిరెడ్డి

చిత్తూరు అర్బన్: న్యాయం కోసం స్టేషన్‌కు వచ్చే ప్రజల సమస్యలు ఓపిగ్గా వినడంతో పాటు, వాళ్లతో మర్యాదగా మాట్లాడితేనే సగం సమస్య తీరిపోతుందని అనంతపురం రేంజ్ డీఐజీ అమ్మిరెడ్డి అన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతీ ఒక్క పోలీసు అధికారి పనిచేయాలని ఆదేశించారు. చిత్తూరులోని పోలీసు అతిథి గృహంలో గురువారం ఎస్పీ రిషాంత్‌రెడ్డితో కలిసి డీఎస్పీలు, సీఐలతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. డీఐజీ మాట్లాడుతూ ప్రతి ప్రాంతంలో ప్రజలకు పోలీసులు కనిపించేలా తిరుగుతుండాలని సూచించారు. అప్పుడే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు, నేరాలను నియంత్రించడం కోసం ప్రత్యేకంగా సమాచార వ్యవస్థను అభివృద్ధి చేసుకోవాలని చెప్పారు. రోడ్డు ప్రమాదాలు, మిస్సింగ్ కేసుల్లో నిర్లక్ష్యంగా ఉండొద్దని, వీలైనంత త్వరగా వీటిల్లో దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతూ కనిపిస్తే కేసులు నమోదు చేయాలని, సైబర్ నేరాలపై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఎర్రచందనం, స్మగ్లింగ్, అక్రమ మద్యం, సారా తయారీ విషయాల్లో ఏ ఒక్కరినీ ఉపేక్షించవద్దని చెప్పారు. ఎస్పీ రిషాంత్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో నేరాల తగ్గుదల కోసం డీఎస్పీలు శ్రమించాల్సి ఉందన్నారు. ప్రజలకు చేరువయ్యి పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఈ సమావేశంలో ఏఎస్పీలు సుధాకర్, లక్ష్మి, డీఎస్పీలు శ్రీనివాస మూర్తి, శ్రీనివాసులురెడ్డి, బాబు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పులివెందుల తరువాత పుంగనూరే

"రాష్ట్రంలోనే పులివెందుల తరువాత పుంగనూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం. అందులో భాగంగానే ఈ రోజు ఆరోగ్య కేంద్రాలు, పాలిటెక్నిక్ కళాశాలలు, పోలీస్ స్టేషన్, సర్కిల్ కార్యాలయాలను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నాం. సీఎం వైఎస్ జగన్ ఆధ్వర్యంలో పేదలకు కార్పొరేట్ వైద్యసేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. పడమటి ప్రాంతాలకు సాగు–తాగునీరందించే ప్రాజెక్టులను ఎన్నికల్లోపు పూర్తి చేసి తీరుతాం.'' అని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు.



చౌడేపల్లె మండలం కాటిపేరి సభలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

- ప్రతి ఇంటికీ తాగునీరందిస్తాం
- మూడు ప్రాజెక్టులను పూర్తిచేస్తాం
- రాష్ట్ర విద్యుత్, అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
- నియోజకవర్గంలో ఒకే రోజు పలు ప్రారంభోత్సవాలు

పుంగనూరు/సదుం/చౌడేపల్లె: ప్రజలకు అన్ని రకాల కార్పొరేట్ వైద్యసేవలు అందించేందుకు సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీలో అన్ని రకాల జబ్బులకు వైద్యసేవలు అందిస్తున్నట్లు మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. ఆయన గురువారం చిత్తూరు ఎంపీ రెడ్డెప్పతో కలసి పుంగనూరు, సదుం, చౌడేపల్లె మండలాల్లో పలు నిర్మాణాలను, అభివృద్ధి పనులను ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వాస్పత్రితో పాటు గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే వారికి అనుకూలంగా ఉండేందుకు అర్బన్ హెల్త్ సెంటర్లను ప్రారంభించామన్నారు. ముడిబాపనపల్లె కేంద్రం నుంచి ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. వందలాది మందికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఎప్పటికప్పుడు పరిహారం అందిస్తున్నట్లు చెప్పారు. కడప జిల్లా గండికోట రిజర్వాయర్ నుంచి పైపులైన్ల ద్వారా పడమటి నియోజకవర్గాలకు నీరు సరఫరా చేసే పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి ఇంటికీ నీటిని సరఫరా చేస్తామన్నారు. ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే 6.5 టీఎంసీల సామర్థ్యం గల ప్రాజెక్టులను ఎవరు అడ్డుకున్నా, నిర్మించి తీరుతామని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టుకు పూర్తి వివరాలు సమర్పించి విజయం సాధిస్తామన్నారు.

సదుం మండలం ఎర్రాతివారిపల్లెలో మంత్రి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యా రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్టు గుర్తు చేశారు. అందులో భాగంగానే ఇక్కడ వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ప్రజల నుంచి వివిధ సమస్యలపై వచ్చిన వినతులు స్వీకరించి, పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి మంత్రి పెద్దిరెడ్డిని, జిల్లా కలెక్టర్‌ను, చిత్తూరు ఎంపీని సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.

ఈ కార్యక్రమాల్లో తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, కలెక్టర్ షణ్మోహన్, డీఎంహెచ్‌వో డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి, జెడ్పీ సీఈఓ ప్రభాకర రెడ్డి, టీటీడీ పాలక మండలి సభ్యుడు పోకల అశోక్ కుమార్, పుంగనూరు మున్సిపల్ చైర్మన్ అలీమ్ బాషా, పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు జింకా వెంకటాచలపతి, రాష్ట్ర జానపద కళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, మార్కెట్ కమిటీ చైర్మన్ అమరనాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు పెద్దిరెడ్డి, బైరెడ్డిపల్లె రెడ్డెప్ప, ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిలర్ ముత్తంశెట్టి విశ్వనాథ్, సచివాలయాల కన్వీనర్ కొత్తపల్లె చెంగారెడ్డి, వెటర్నరీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పద్మనాభరెడ్డి, రిజిస్ట్రార్ రవి, జెడ్పీటీసీ సభ్యులు సోమశేఖర్‌రెడ్డి, దామోదరరాజు, ఎంపీపీ ఎల్లప్ప, సర్పంచ్ ఉషారాణి, సరిత, మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మంత్రి ప్రారంభించిన నిర్మాణాలు

- పుంగనూరు మున్సిపాలిటీ పరిధిలోని తూర్పుమొగసాల, రాగానిపల్లె రోడ్డులో రూ.1.60 కోట్లతో నిర్మించిన రెండు పట్టణ ఆరోగ్య కేంద్రాలు
- కోర్టు రోడ్డులో 2.6కోట్లతో నిర్మించిన మండల మినీ సచివాలయ నూతన భవనం
- శాంతినగర్‌లో రూ.90 లక్షలతో విద్యుత్‌లైన్ల మార్పిడి పనులు
- చెర్లోపల్లె వద్ద రూ.97 కోట్లతో 220 కేవీ సబ్ స్టేషన్ పనులు ప్రారంభించి మొక్కలు నాటారు.
- సదుం మండలం ఎర్రాతివారిపల్లె మార్గంలో రూ.8 కోట్లతో నిర్మించనున్న వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల భవన నిర్మాణానికి భూమిపూజ
- జాండ్రపేట వద్ద రూ.4.60 కోట్లతో నిర్మించిన వంతెన, వంతెనపై రూ.10.62 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన లైటింగ్ సిస్టం
- చౌడేపల్లె మండలం కాటిపేరి సమీపంలో ఆచార్య ఎన్‌జి రంగా విశ్వవిద్యాలయం అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు భూమిపూజ
- చౌడేపల్లె – పుంగనూరు మార్గంలోని దొరబావితోట సమీపంలో రూ.1.60 కోట్లతో నిర్మించిన రూరల్ సర్కిల్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్ భవన సముదాయం ప్రారంభం



పుంగనూరు: అర్బన్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి, ఎంపీ రెడ్డెప్ప, కలెక్టర్



సదుం: వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల భవన నిర్మాణ పనుల ప్రారంభోత్సవం

ప్రతి ఊరిలో ఇంటింటికీ తాగునీరు

చౌడేపల్లె మండలంలో ప్రారంభోత్సవాల అనంతరం మంత్రి మాట్లాడుతూ, నియోజకవర్గంలో ప్రతి ఊరిలో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మించి ఇంటింటికీ తాగునీరందిస్తామని వెల్లడించారు. గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ధ్యేయంతో సీఎం ఆశీసులతో నియోజకవర్గంలో అగ్రికల్చర్, వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలోనే పులివెందుల తరువాత పుంగనూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని గుర్తుచేశారు. కాటిపేరి సమీపంలో 56 ఎకరాల్లో అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలను రూ.8 కోట్లతో నిర్మిస్తున్నట్లు వివరించారు. ఈ కళాశాలలో చదివే విద్యార్థులు సమీప గ్రామాల్లోనే అగ్రికల్చర్ అసిస్టెంట్, వెటర్నరీ అసిస్టెంట్ ఉద్యోగాలు పొందవచ్చని వెల్లడించారు.



కాటిపేరి వద్ద భూమి పూజలో భాగంగా నవధాన్యాలను సమర్పిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

గతంలో మోసం.. ప్రస్తుతం న్యాయం

ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ అనంతరం ఇచ్చే పెన్షన్‌లో మార్పులు చేయడానికి బి.కె. భట్టాచార్య నేతృత్వంలో కమిటీని 2001–02లో ఏర్పాటు చేశారు. ఆ కమిటీ ప్రతిపాదనల మేరకు 01–01–2004 నుంచి ఆయా రాష్ట్రాల్లో ఉద్యోగులకు సీపీఎస్ విధానాన్ని వర్తింపచేయాలని ఎన్‌డీఏ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.



తిరుపతి రుయా ఆస్పత్రి ఆవరణలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న చిత్తూరు జిల్లా ఏపీ హంస, గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు

ఆ సమయంలో ఏపీలో చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సీపీఎస్‌ను రాష్ట్ర ఉద్యోగులకు వర్తింపచేశారు. ఆ తరువాత 2014 నుంచి 2019 వరకు అధికారంలో ఉన్నారు. అయితే చంద్రబాబూ ఏనాడూ ఉద్యోగుల సీపీఎస్ రద్దు గురించి ఆలోచించనేలేదు.

అయితే ప్రస్తుతం సీపీఎస్ ఉద్యోగులకు న్యాయం చేసేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జీపీఎస్ విధానాన్ని అమలులోకి తీసుకొచ్చారు. కేబినేట్‌లో సైతం జీపీఎస్ విధానానికి ఆమోదం తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో అమలులోకి తీసుకొచ్చిన జీపీఎస్ విధానం దేశానికే ఆదర్శంగా నిలిచిందని విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- సీపీఎస్ ఉద్యోగులకు న్యాయం చేసేలా జీపీఎస్
- ఉద్యోగుల పెన్షన్‌కు భరోసా కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం
- చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో హర్షం వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

చిత్తూరు కలెక్టరేట్ : ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా 16,458 మంది సీపీఎస్ ఉద్యోగులున్నారు. కొన్నేళ్ల నుంచి సీపీఎస్ రద్దు కోసం ఎదురు చూస్తున్న ఆ ఉద్యోగులకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తీపికబురు చెప్పింది. సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగ విరమణ చెందాక ఎలాంటి ఉపయోగం ఉండదు. దీనిపై పాదయాత్రలో సీపీఎస్ రద్దుకు హామీ ఇచ్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జీపీఎస్‌ను అమలు చేసి హామీ నెరవేర్చారు.

జీపీఎస్‌తో మరింత భద్రత.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జీపీఎస్ విధానం వల్ల సీపీఎస్ ఉద్యోగులకు మరింత భద్రత కలగనుంది. ఉద్యోగి పెన్షన్‌కు నమ్మకమైన భరోసా లభించింది. ఉద్యోగ విరమణ తర్వాత చివరి నెల బేసిక్‌లో 50 శాతం పెన్షన్‌గా ఇవ్వనున్నారు. మొత్తం పెన్షన్ తో పాటు ప్రతి ఏటా 2 డీఏలు ఇవ్వనున్నారు. ఉద్యోగుల భవిష్యత్తు, వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకున్న ప్రభుత్వం జీపీఎస్‌ను అమలు లోకి తీసుకొచ్చింది. ప్రస్తుత జీపీఎస్ విధానం 01–09–2004 తర్వాత ఉద్యోగాల్లో చేరిన వారికి వర్తిస్తుందని ప్రభుత్వం వెల్లడించింది. సీపీఎస్‌కు ప్రత్యామ్నాయంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీపీఎస్ విధానం ఉద్యోగ విరమణ తర్వాత పెన్షన్‌కు పూర్తి గ్యారంటీ ఇస్తుందని విద్యావేత్తలు వెల్లడిస్తున్నారు.

భద్రత కల్పించారు




సీపీఎస్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం భద్రత కల్పించింది. జీపీఎస్ అమలు చేయడం వల్ల సీపీఎస్ ఉద్యోగులకు మేలు కలిగింది. గతంలో సీపీఎస్ ఉద్యోగుల సమస్యను ఏ ప్రభుత్వమూ పట్టించుకోనేలేదు.
– వినాయకం, సీపీఎస్ ఉద్యోగి, చిత్తూరు జిల్లా

సీపీఎస్ కంటే మెరుగు




రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జీపీఎస్, సీపీఎస్ కంటే మెరుగ్గా ఉంది. జీపీఎస్ విధానాలను ప్రభుత్వం జారీ చేయాలి. జీపీఎస్ అమలుపై కేబినేట్‌లో నిర్ణయం తీసుకోవడం అభినందనీయం.
– సమీర్, సీపీఎస్ ఉద్యోగి, చిత్తూరు జిల్లా

అధికంగా పెన్షన్



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జీపీఎస్, సీపీఎస్ కంటే మేలైనది. ఎందుకంటే సీపీఎస్‌తో పోల్చితే 150 శాతం అధికంగా పెన్షన్ అందనుంది. ఉద్యోగికి భరోసా కల్పించారు.
– ప్రణీత, పెనుమూరు, చిత్తూరు జిల్లా

జీపీఎస్‌తో ప్రయోజనం



మా డిమాండ్లను తీర్చే జీపీఎస్‌తో ప్రయోజనం ఉంది. భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం జీపీఎస్‌ను ప్రవేశపెట్టింది. సీపీఎస్ ఉద్యోగులకు ఊరటనిచ్చిన సీఎంకు ధన్యవాదాలు.
– లోకేష్, నగర అధ్యక్షుడు, సీపీఎస్, చిత్తూరు

సంకరజాతి పశువులపై దృష్టి

- జిల్లా పశుసంవర్థక శాఖ చైర్మన్ సంతోష్



మేలుజాతి దూడల ప్రదర్శనను ప్రారంభిస్తున్న పశుసంవర్థక శాఖ చైర్మన్ సంతోష్

కార్వేటినగరం: సంకరజాతి పశుపోషణపై రైతులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా పశుసంవర్థక శాఖ చైర్మన్ సంతోష్ అన్నారు. మండల పరిధిలోని ఆర్కేవీబీపేట గ్రామంలో గురువారం సర్పంచ్ దివ్య ఆధ్వర్యంలో మేలుజాతి పేయదూడల ప్రదర్శన నిర్వహించారు. చైర్మన్ సంతోష్ మాట్లాడుతూ పశుపోషణలో జిల్లా మొదటి స్థానంలో ఉందని, అందులో జెర్సీ(ఎర్రఆవు) అత్యధికంగా మన జిల్లాలోనే ఉందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి వ్యవసాయంతో పాటు పశుపోషణకు పెద్దపీట వేస్తోందని గుర్తు చేశారు. అనంతరం జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ప్రభాకర్ మాట్లాడుతూ మేలుజాతి దూడల ఎంపిక వాటి ఆరోగ్య పరిరక్షణ ఎంతో అవసరమని తెలిపారు. మేలు జాతి దూడల కోసం ఆరోగ్యకరమైన మేలు జాతి కోడెల వీర్యం అవసరమని, అది ప్రభుత్వ పశువైద్యశాలలో అందుబాటులో ఉందని చెప్పారు. పశువులు ఎదకు వచ్చిన 12 గంటల్లోపే ప్రభుత్వ పశువైద్య ఆస్పత్రికి తీసుకెళ్లి కృత్రిమ గర్భధారణ చేయాలని సూచించారు. ప్రైవేటు సంస్థల ద్వారా కట్టు సూదులు వేయడం వల్ల మేలు జాతి దూడలు జన్మించవని తెలిపారు. పాడి రైతుల సౌకర్యార్థం పేయ దూడలే జన్మించే పరిజ్ఞానం అందుబాటులో ఉందన్నారు. అనంతరం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వాసు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల అభివృద్ధి కోసం మేలుజాతి దూడలను అభివృద్ధి చేయడమే కాకుండా వాటికి రాయితీపై దాణా అందిస్తుందని తెలిపారు. పశువుల అత్యవసర చికిత్స కోసం 1962 అంబులెన్స్ వాహనాన్ని అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక సర్పంచ్ దివ్య మాట్లాడుతూ తమ పంచాయతీ పరిధిలో వ్యవసాయం కన్నా ఎక్కువ మంది పాడి పెంపకంపై ఆధారపడి జీవిస్తున్నారని, కల్తీలేని పాలు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. మేలుజాతి దూడల ప్రదర్శనలో ఎంపికైన వాటికి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో, డివిజినల్ పశు వైద్యాధికారులు వాసు, గోవిందయ్య, బాలసుబ్రమణ్యం, అసిస్టెంట్ డైరెక్టర్ అసిఫ్, హేమకుమార్, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

అప్పలాయగుంట బ్రహ్మోత్సవం.. పరిపూర్ణం



ధ్వజావరోహణంలో అర్చకులు



పుష్కరిణిలో చక్రస్నానం నిర్వహిస్తున్న వేద పండితులు



దేవదేవేరుల ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజన సేవ

వడమాలపేట : మండల పరిధిలోని అప్పలాయగుంటలో వెలసిన శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా పరిపూర్ణమయ్యాయి. చివరి రోజు గురువారం చక్రస్నానం, ధ్వజావరోహణం వేడుకగా నిర్వహించారు. ఉదయం స్వామి వారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి శుద్ధి, తోమాలసేవ, కొలువు, అర్చన, మొదటిగంట, చూర్ణోత్సవం, పల్లకీలోకి శ్రీవారి వేంచేపు, పల్లకీ ఉత్సవం, సల్లింపు కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి ఉత్సవమూర్తులతో పాటు శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్ స్నపన తిరుమంజనం సేవ నిర్వహించారు. ఉదయం 10.15 నుంచి 10.30 గంటల వరకు ఆలయ కోనేరులో చక్రస్నానం నిర్వహించారు. అనంతరం నవసంధి, మాడ వీధి ఉత్సవం, శుద్ధి, రెండవ గంట కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి 7 గంటల నుండి 7.30 గంటల వరకు ధ్వజావరోహణం, పూర్ణాహుతి, విశేష నివేదన, అర్చక బహుమానం, ఏకాంతసేవ నిర్వహించి బ్రహ్మోత్సవాలను ముగించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్ పాల్గొన్నారు.



ఆత్మహత్య కాదు హత్యే

తవణంపల్లె: మండంలోని సత్తార్ బావి వద్ద సిమెంటు ఇటుకల ఫ్యాక్టరీ వద్ద యువకుడి ఆత్మహత్యగా నమోదైన కేసును, అనుమానించిన పోలీసులు 48 గంటల్లోనే ఛేదించారు. అది హత్యగా తేల్చడంతో మిస్టరీ వీడింది. ఎస్‌ఐ సుధాకర్ రెడ్డి కథనం మేరకు, మండలంలోని సత్తార్ బావి వద్ద ఉన్న సిమెంటు ఇటుకల ఫ్యాక్టరీలో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన కూలీలు పనులు చేస్తున్నారు. వారిలో లఖ్మ బఘెల్ కుమారుడు పోసేరం బఘెల్(23) ఒక బాలిక(వివాహిత)తో చనువుగా ఉండేవాడు. దీన్ని సహించని ఆ బాలిక భర్త (మైనర్) ఈ నెల 5న రాత్రి గొంతు నులిమి చంపి, శాలువతో ఉరివేసి చెట్టుకు వేలాడదీశాడు. దీనిపై మొదట్లో ఆత్మహత్య కేసుగా నమోదు చేసినట్లు తెలిపారు. దీన్ని అనుమానించిన పోలీసులు తమదైన శైలిలో విచారణ చేయడంతో హత్యగా తేలింది. బఘెల్ హత్యకు బాలిక(వివాహిత) సహకరించినట్లు గుర్తించారు. దీంతో చిత్తూరు రూరల్ సీఐ రవిశంకర్ రెడ్డి నేతృత్వంలో కేసును ఛేదించి హత్య కేసుగా నమోదు చేసినట్లు వెల్లడించారు. హత్య కేసులో నిందితులైన మైనర్ దంపతులను గురువారం కోర్టుకు హాజరుపరచగా జువనైల్ హోంకు పంపినట్లు వెల్లడించారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు
ప్రతి మంగళ, శుక్రవారములలో

WANTED
TELE CALLER'S
PRO'S
ADMIN PRINCIPALS
Cell: 9390125466

WANTED LECTURERS
Subjects :
Nursing, MLT, Dairy, Commerce, Computers, GFC, English, ET, CPM, Physics, Chemistry, Maths, Botany, Zoology, Civics, Economics, Telugu
Sri Krishna Chaitanya Voc. Jr.College, Chittoor & Sri Visweswara Jr College & SNR Degree College, Kothapalle mitta, S.R.Puram
Contact No. 9440345552, 8374771110, 9490259936

మహిళల భద్రతే ప్రభుత్వ ధ్యేయం

- గుంటూరు రమ్య హత్య ఘటనలు జరగకూడదనే..
- నేటి నుంచి ప్రతి గడపకూ మహిళా పోలీస్
- 'సాక్షి'తో చిత్తూరు ఎస్పీ రిషాంత్‌రెడ్డి



ఎస్పీ రిషాంత్‌రెడ్డి

చిత్తూరు అర్బన్: మహిళల భద్రతే లక్ష్యంగా ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా మన ఇంట్లో ఏం సమస్య ఉంది..? ఆడ పిల్లలు కళాశాలకు వెళ్లే దారిలో ఏమైనా ఇబ్బంది ఉంటే..? ఆకతాయి వేధింపులను పోలీస్ స్టేషన్ మెట్లెక్కి చెప్పే ధైర్యం లేకుంటే..? ఆ దిగులు గుండెల్లోనే ఆగిపోవాల్సిందేనా..? అంటే కాదంటున్నారు చిత్తూరు ఎస్పీ రిషాంత్‌రెడ్డి. ప్రతీ మహిళ మాట్లాడాలి, అపుడే సమస్య ఏంటో తెలుస్తుంది. మహిళల్ని మనస్ఫూర్తిగా మాట్లాడించి, వారి సమస్యకు పరిష్కారం చూపించడానికి శుక్రవారం నుంచి జిల్లాలో ×ప్రతీ గడపకు మహిళా పోలీస్×ే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారు. దీని గురించి ఎస్పీ రిషాంత్‌రెడ్డి ×సాక్షి×ేతో పంచుకున్న విషయాలు ఆయన మాటల్లోనే...

ఏం చేస్తారంటే..

గుంటూరులో 2021లో బీటెక్ విద్యార్థిని రమ్య హత్య కేసు చూస్తే, మృతురాలు అనుభవించిన వేధింపులు, మానసిక వేదన ఆమె ఎవ్వరికీ చెప్పుకోలేదు. తన స్నేహితురాలికి విషయం తెలిసినా ఆమె కూడా దాచేసింది. విషయం పోలీసులకు తెలిసి ఉంటే హత్య జరిగేదికాదు. ఈ ఘటన నుంచి వచ్చిన ఆలోచనే ప్రతీ గడపకు మహిళా పోలీస్. అంటే మహిళలు ఓపెన్‌గా మాట్లాడాలి. ఇందులో గ్రామ, వార్డు సచివాలయంలోని మహిళా పోలీసు కార్యదర్శి వలంటీర్ సాయంతో ప్రతీ ఇంటికి వెళతారు. ఇంట్లోని మహిళలతో మహిళా పోలీసు కార్యదర్శి మాత్రమే ఒంటరిగా మాట్లాడుతారు. ఇంట్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా? కాలనీలో ఆకతాయిలు? వీధి చివర్లో వేధింపులు? సారా విక్రయాలు, గంజాయి అమ్మకాల గురించి ఆరా తీస్తారు. టీనేజ్‌లో ఉన్న పిల్లలు ఏం చేస్తున్నారు? స్మార్ట్ ఫోన్ల వాడకం, వాళ్ల విద్యాసంస్థల్లో ఏదైనా సమస్యలున్నాయా అంటూ యువతులతోనూ మాట్లాడుతారు. దీనికితోడు ప్రతి ఒక్కరి వద్ద ఉన్న స్మార్ట్‌ఫోన్‌లో దిశ యాప్ ఇన్‌స్టాల్ చేయడం, ఆపద సమయంలో దాన్ని ఎలా వాడాలో చూపిస్తారు. పోలీసుశాఖ రూపొందించిన ఓ కార్డును ఇస్తారు. ఇందులో ఎస్‌ఐ, సీఐ, డీఎస్పీ, మహిళా పోలీసు ఫోన్ నెంబర్లు ఉంటాయి. ఎప్పుడు ఏ సమస్య వచ్చినా ఆ నెంబర్లకు సమాచారం ఇస్తే చాలు. మాపని మొదలవుతుంది.

ధైర్యంగా మాట్లాడండి

మీ ఇంటికి వస్తున్నది రోజూ మీరు చూసే వలంటీర్, మీ కార్యదర్శి. మీరు చెప్పే విషయాలు మీ వలంటీర్‌కు కూడా తెలియదు. చాలా రహస్యంగా ఉంచుతాం.. సమస్యను తీర్చే ప్రయత్నం చేస్తాం. మొత్తం ఓ పది ప్రశ్నలు అడుగుతారు. వాటికి సమాధానాలు చెప్పండి. మన సమాజాన్ని మనమే క్లీన్ చేసుకోవాలి. పోలీసుశాఖపై నమ్మకం ఉంచి మీరు మాట్లాడితే చాలు. ఇక్కడకు వచ్చే ఫిర్యాదులను మహిళా పోలీసు కార్యదర్శులు ఓ యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఇది నేరుగా నాకు కనిపిస్తుంది. ఫలితంగా ఎక్కడ ఏ సమస్య ఉందో అర్థమవుతుంది. అలాగే నిరాదరణకు గురైన పిల్లలు త్వరగా ప్రేమ పేరిట ఆకర్షణకు గురవుతుంటారు. అక్కడే నేరం జరిగే అవకాశం ఉంది. ఆ నేరం జరగకముందే పోలీసులు చర్యలు తీసుకుంటారు. సర్వే మొత్తం పూర్తయ్యాక వచ్చిన సమస్యల ఆధారంగా పోలీసుశాఖ ఏం చేయాలో ఓ స్పష్టత వస్తుంది. భవిష్యత్తులో మీ సచివాలయంలోని పోలీసు కార్యదర్శి ద్వారానే ఫిర్యాదులు యాప్‌లోకి వచ్చేస్తాయి. అంటే మహిళలు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయాల్సిన అవసరం కూడా ఉండదు.

నేడు ప్రారంభం

చిత్తూరు నగరంలో శుక్రవారం ఉదయం 10.30 గంటలకు 5వ డివిజన్‌లో ప్రతీ గడపకు మహిళా పోలీస్‌ను ప్రారంభిస్తున్నాం. కలెక్టర్, మా డీజీపీ సైతం ఈ కార్యక్రమం విజయం సాధిస్తుందని నమ్మకంగా ఉన్నారు. ప్రజలు సహకరిస్తే తప్ప దీని లక్ష్యం నెరవేరదు.



బంగారం :

24 క్యారెట్లు 10 గ్రాములు	రూ.62,000
22 క్యారెట్లు ఒక గ్రాము	రూ.5,500
వెండి:	
హోల్‌సేల్ ధర (కిలో)	రూ.74,000
రిటైల్ వెండి గ్రాము	రూ.76

కర్ణాటక మద్యం స్వాధీనం నలుగురి అరెస్టు

గుడిపాల: కర్ణాటక నుంచి అక్రమంగా ఇన్నోవా కారులో తరలిస్తున్న కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకొని నలుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ రాజశేఖర్ తెలిపారు. గురువారం ఉదయం మద్రాస్‌క్రాస్ రోడ్డు వద్ద వాహనాలను తనిఖీలు చేస్తుండగా బెంగళూరు నుంచి ఇన్నోవా కారును తనిఖీ చేయగా అందులో 180ఎంఎల్ టెట్రా ప్యాకెట్లు 240, 90 ఎంఎల్ టెట్రా ప్యాకెట్లు 480ను స్వాధీనం చేసుకున్నామన్నారు. వీటి విలువ వాహనంతో కలిపి రూ.4.5 లక్షలు ఉంటుందని చెప్పారు. కారులో ఉన్న చిత్తూరు న్యూ బాలాజీ కాలనీకి చెందిన రాము(29), సంతపేటకు చెందిన కేశవన్(29), చెన్నైకి చెందిన జోష్వర్(28), తిరుత్తణికి చెందిన కుమార్(30)ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు ఆయన తెలిపారు.

Walk-in-Interview డీమార్ట్ Walk-in-Interview
డీమార్టు 3వ పార్టీ పేరోల్‌పై కావలెను
క్యాషియర్ :
వయస్సు : 18 - 25 సంవత్సరములు
విద్యార్హత : ఇంటర్మీడియట్ పాస్
పార్ట్ టైం క్యాషియర్ & ప్యాకర్స్ :
విద్యార్హత : ఇంటర్మీడియట్ పాస్
ప్యాకర్స్ & సేల్స్ అసోషియేట్ :
వయస్సు : 18 - 25 సంవత్సరములు
విద్యార్హత : 10th పాస్
ఫ్రెషర్స్ కూడా అప్లయి చేసుకోవచ్చును.
ఆసక్తి గల అభ్యర్థులు మీ యొక్క పూర్తి బయోడాటా మరియు సర్టిఫికెట్లుతో క్రింద డీమార్ట్ అడ్రస్‌లో సంప్రదించవలెను.
డీమార్ట్: కరకంబాడి రోడ్, తిరుపతి ఫోన్ నెం: 8712609185, 9110596213, 9949995979, 7097484353

చిత్తూరులో రాజస్థాన్ వాసి ఆత్మహత్య

చిత్తూరు అర్బన్: నగరంలోని మిట్టూరులో రాజస్థాన్‌కు చెందిన యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటుచేసుకుంది. వన్‌టౌన్ సీఐ భాస్కర్ కథనం మేరకు.. రాజస్థాన్‌కు చెందిన చందన్(30) గత కొన్నేళ్లుగా చిత్తూరులో ఉంటూ వడ్రంగి పనులు చేయిస్తున్నాడు. బుధవారం రాత్రి మిట్టూరులోని తన నివాసంలో భోజనం చేసిన తరువాత తన గదిలోకి వెళ్లి పడుకున్నాడు. గురువారం తెల్లవారుజామున మృతుడి భార్య పవిత గదిలోకి వెళ్లి చూడగా ఫ్యాన్‌కు చున్నీతో ఉరేసుకుని వేలాడుతూ కనిపించాడు. స్థానికుల సాయంతో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించగా, రాజస్థాన్‌కు తీసుకెళ్లారు. కుటుంబ కలహాలే ఇతని ఆత్మహత్యకు కారణమని పోలీసులు భావిస్తున్నారు. దీనిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



చందన్ (ఫైల్)

ప్రభుత్వ సేవల పైలెట్ ప్రాజెక్టుకు విశేష స్పందన

- ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు
- ఒక్కరోజే 220 సేవలు పూర్తిచేసి సర్టిఫికెట్లు పంపిణీ

పూతలపట్టు: ప్రభుత్వ సేవల పైలెట్ ప్రాజెక్టుకు ప్రజల నుంచి విశేష స్పందన లభించినట్లు డీఎల్‌డీవో రవికుమార్ తెలిపారు. జిల్లాలో మొదటిసారిగా గురువారం పూతలపట్టు మండలంలోని బండపల్లిలో పైలెట్ ప్రాజెక్టు డ్రైవ్‌ను అధికారులు నిర్వహించారు. ఆధార్ నమోదు, కుల, ఆదాయ, జనన, మరణ, కుటుంబ, పెళ్లి, ఇంటిగ్రేటెడ్ ధ్రువీకరణ పత్రాలు, స్థలాల మ్యుటేషన్ తదితర ప్రభుత్వ సేవలు అందజేశారు. బండపల్లిలో 489 మంది గ్రామస్తులు హాజరై సేవలను సద్వినియోగం చేసుకున్నారు. వాటిలో 220 సేవలను పూర్తిచేసి సర్టిఫికెట్లు అందజేశారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా అధికారులే గ్రామానికి వచ్చి సమస్యలు పరిష్కరించడంపై హర్షం వ్యక్తం అవుతోంది. ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో జిల్లాలోని మిగిలిన పంచాయతీల్లోనూ అమలుచేస్తామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీఓ రేణుక, ఎంపీడీఓ గౌరి, తలపులపల్లి బాబురెడ్డి, తహసీల్దార్ విజయభాస్కర్, ఎంపీటీసీ యతీష్, త్యాగరాజన్, పంచాయతీ కార్యదర్శి హేమలత పాల్గొన్నారు.



యువకుడికి ఆదాయ ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న అధికారులు

సాక్షి క్లాసిఫైడ్స్

Education

ADMISSIONS
■ Paramedical: B.Sc(Nursing-F&M), BPT, GNM, ANM, B.Sc(Ag), Diploma&B.Sc (Para medical), (Anesthesia, OT, Cardio, Cathlab, Dailysis, MLT, Radiology, Neuro, Percussion, Emergency Medical, Opthalmic, Audiometry, DMPHA-M Technician Seats Available in Tirupati, 100% Job Assistance, Q: Inter Pass, Cont: & Dr VBR@8125090009.

DIRECT FINAL YEAR
■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA, Regular/lateral entry 9381287629

ONE SITTING
■ Direct 10th, Inter one Sitting, B.A, B.Com, B.Sc, BBA, B.Tech, M.A, M.Com, M.Sc, MBA, MCA, Distance Education, Tirupati. 7416478396, 7416478395.

PARAMEDICAL
■ B.Sc Nursing, BPT& Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic. Any Inter Eligible, Tirupati, 7416478396, 7416478395.

Real Estate

FLATS FOR SALE
■ Ready to Occupay తిరుపతి, S.V.అగ్రికల్చరల్ కాలేజి సమీపమున, పేరూరు గ్రామానికి దగ్గరలో రెరా మరియు తుడా అప్రూవల్ తో నిర్మించిన సిద్దార్థ అవెన్యూలో 3 BHK & 2 BHK ఫ్లాట్‌లు అమ్మకమునకు సిద్ధంగా కలవు. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 96524 30332, 97008 01226.

PLOTS FOR SALE
■ తిరుపతి-రామచంద్రాపురం వెళ్లే 100 Feets రోడ్డులో గల ఢిల్లీ పబ్లిక్ స్కూల్, ఆర్కిడ్ స్కూల్, శ్రీ చైతన్య, ఎమరాల్డ్స్ కాలేజీలు, విష్ణుప్రియ విల్లాస్‌కు చేరువలో మరియు Veritaas సైనిక్ స్కూల్, సిద్దేశ్వర్ మందిర్, C. రామాపురం దగ్గరగా అంకణం రూ.55,000 లకే, Land Conversion తో, స్పాట్ రిజిస్ట్రేషన్‌తో ప్లాట్స్ అమ్మబడును. త్వరపడండి. 7799412641.

Services

బంగారం కొనబడును
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 90009 92521

Wanted

■ తిరుపతిలోని ప్రముఖ గెస్ట్‌హౌస్ నందు పనిచేయుటకు మేనేజర్, రూం సర్వీస్ బాయ్స్ కావలెను. సంప్రదించండి: 9133300005, 9392340888.

■ Job Vacancy: Supervisor Post at Kazaria Tiles, Transport facility Srikalahasti to Company Qual: Degree, Sal: 13500/- ESI, PF + Food ✆ 7095222336.

■ JDR గార్డెన్స్, వేదాంతపురం, తిరుపతి నందు పనిచేయుటకు రిసెప్షనిస్టు, వాచ్‌మెన్, హౌస్ కీపింగ్ కావలెను. జీతం+వసతి సౌకర్యం సంప్ర: 9390078060

■ తిరుపతిలో Airtel DTH నందు పనిచేయుటకు Computer Operators, Technicians కావలెను. Freshers Aslo can apply. Contact Cell: 8801546472, 9133740001.

■ Wanted Executives for vehicle loans Chittoor, Tirupati, Madanapalle, Srikalahasthi 16 to 20K, Salary, Cont: 9030100111

■ తిరుపతి మంగళంరోడ్డు తిరుమలలో పనిచేయుటకు సెక్యూరిటీ ఆఫీసర్, సెక్యూరిటీ గార్డ్స్, సెక్యూరిటీ కమ్ డ్రైవర్&స్టీవార్డ్స్,హౌస్‌కీపింగ్ క్లీనింగ్ స్టాఫ్M/Fకావలెను.9100518607, 9381806191.

■ చిత్తూరు,తిరుపతి జిల్లాలోని ప్రముఖ MMC Companyలో పనిచేయుటకు 10th, ఇంటర్/ డిగ్రీ P/Fఅయిన M/F 18-28 సం. లోపు గలవారు కావలెను. నెలకు Income రూ. 15,000 వరకు, ఉచిత రూం సదుపాయం. ✆ 7989 999 087.

■ రోడ్డు మెటల్ క్వారీ కంపెనీ నందు పనిచేయుటకు అనుభవం గల అకౌంటెంట్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్రదించండి: 9951444019.

■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684

■ Seron Laboratories Pvt Ltd, Chennai. A Well Established Pharmaceutical Company Requires Medical Representatives for the Headquarters Tirupathi & Madanapalli with minimum 1-2 years Exp. Walk-in Interview on 10-06-2023 from 10A.M Onwards at hotel Sinduri park, T.P. Road, Tirupathi. Interested Candidates. Cont: 9600091356, 9840422539. mail:seronlaboratories@gmail.com.

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకోనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ:16K-18K. ఏజెంట్ కమీషన్ 6K. ఫోన్ : 9640258899

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, RMP Dr. Q:5th- డిగ్రీ. 10-30 వేల జీతం, భో+రూం ఫ్రీ. Hyd. Ph: 7995365999

■ Wanted LKG, UKG, 1st, 2nd, PET & PRO's for reputed School in Tirupati, Near Annarao Circle. ✆ 9100933155, 0877-2230036.

■ Wanted Head Cook , Asst. Cook, Accountant with Tally and work Experience. Contact Cell: 9149625156.

■ రమణ హోటల్, రేణిగుంట నందు లాడ్జి మేనేజర్, కెప్టెన్, వెయిటర్స్, Male/ Female క్యాషియర్ కావలెను. ✆ 9440109401, 9177480436.

■ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క పీలేరు, మదనపల్లి, V.కోట శాఖలలో పనిచేయుటకు 54 సం. వయస్సు లోపల గల ఆర్మడ్ గార్డ్స్ కావలెను. PF, ESI సౌకర్యం మరియు ఆకర్షణీయమైన జీతం కలదు. 9030826428, 9000789126.

■ గూడూరు Airtel స్టోర్ నందు పని చేయుటకు ఫీల్డ్ సేల్స్ ప్రమోటర్స్ కావలెను. ఇంటర్/డిగ్రీ. జీతం: 12000 + ఇన్సెంటివ్. గూడూరు లోకల్ వారికి ప్రాధాన్యత. సెల్: 98491 41777.

■ అర్జెంటుగా కావలెను. బెంగుళూరులోని MNC ప్లైఓవర్లలో పనిచేయుటకు యువతి /యువకులు కావలెను. అర్హత: 10th to డిగ్రీ జీతం: 16K-28K రూం+ఫుడ్ కలదు. సంప్ర: 8088555585, 8217460004.

■ గ్లోబల్ సర్టిఫైడ్ కంపెనీ నందు గొప్ప అవకాశం. ఇంటి వద్ద చేస్తూ నెలకు 20 వేలు పైన సంపాదన. నిరుద్యోగులు, గృహిణులు, 18+ అందరూ అర్హులే. ఫోన్: 88925 06545

■ చిత్తూరు జిల్లా కట్టమంచి సాయిబాబా గుడి దగ్గరలో ఆఫీసు నందు పనిచేయుటకు ఆఫీస్ బాయ్ కావలెను. అర్హత. 10th పాస్, వ: 30 సం.లోపు. ✆ 70135 29356.

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా రోజుకు 50 మెసేజ్‌లు పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. పిద రాలకు కాల్ చేయండి.85736 33520,90596 33520.

■ ప్రముఖ బ్యాంకుల్లో, క్యాషియర్, క్లర్క్, అటెండర్, Job's & టాప్ MNC కంపెనీల్లో సాఫ్ట్‌వేర్ job's &Work From Home Job's, Outsourcing Job's కలవు అర్హత: Any Qly: సంప్ర: 9491389493 వాట్సాప్ Send Resumes.

నాలుగులైన్ల ప్రకటనకు రూ. 375/-
అదనపు లైనుకు రూ.: 90/-
Contact 9705444178 9951602970

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని విశ్వసించి సంప్రదించే పాఠకులు ప్రత్యేకించి గమనించాల్సిందేమిటంటే మా పాఠకులకు కొరకు సూచన. ప్రకటనదారులు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఏపీఆర్‌జేసీ ఫలితాల్లో విశ్వంకు రాష్ట్ర స్థాయి ర్యాంకులు



విద్యార్థులను అభినందిస్తున్న విశ్వం విద్యాసంస్థల అధినేత విశ్వనాథరెడ్డి తదితరులు

తిరుపతి ఎడ్యుకేషన్: ఏపీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల(ఏపీఆర్‌జేసీ)ల్లో ప్రవేశాలకు నిర్వహించిన ప్రవేశ పరీక్షా ఫలితాల్లో తిరుపతిలోని విశ్వం విద్యాసంస్థ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులతో పాటు టాప్ 10లో 9ర్యాంకులను కైవసం చేసుకున్నారు. ఆ మేరకు ఆ విద్యాసంస్థ అధినేత డాక్టర్ ఎస్.విశ్వనాథరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫలితాల్లో ఆర్.తనూజ, ఎం.భువనేశ్వర్‌రెడ్డి రాష్ట్ర స్థాయి ప్రథమ ర్యాంకులు, టి.వర్షా, కె.లక్ష్మణవర్మ ద్వితీయ, బి.భువనేశ్వరి, బి.సిద్ధార్థలు తృతీయ ర్యాంకులు, అలాగే పి.సౌమ్య 5వ ర్యాంకు సాధించినట్లు పేర్కొన్నారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆ విద్యాసంస్థ అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వచందన్‌రెడ్డి, కరస్పాండెంట్ ఎన్.తులసి, ఉపాధ్యాయులు అభినందించారు.

నడిరోడ్డుపై కారు దగ్ధం



దగ్ధమైన కారువద్ద వివరాలు సేకరిస్తున్న పోలీసులు

నగరి : రోడ్డుపై ప్రయాణిస్తున్న కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగి దగ్ధమైన సంఘటన పట్టణంలో గురువారం చోటుచేసుకుంది. బాధితుల కథనం మేరకు చెన్నై రాయపేటకు చెందిన సుందరరాజ్ తన కుటుంబ సభ్యులు నలుగురితో కారులో ఉదయం తిరుమలకు బయలుదేరారు. నగరి బైపాస్ రోడ్డులో ప్రయాణిస్తుండగా కారు బ్యానెట్ నుంచి పొగలు వచ్చాయి. బ్రేక్ వేసినా ఆగకపోవడంతో హ్యాండ్ బ్రేక్‌తో ఎలాగో ఆపిన సుందరరాజ్ బ్యానెట్ వద్దకు వెళ్లి తెరిచే ప్రయత్నం చేశారు. ఎంతకూ అది తెరుచుకోకపోవడంతో పాటు లోపలనుంచి పొగలు ఎక్కువగా రాసాగాయి. దీంతో కుటుంబసభ్యులు కారునుంచి దిగి దూరంగా వెళ్లిపోయారు. వారు ఊహించినట్లే కారు బ్యానెట్ నుంచి వచ్చిన మంటలు డీజిల్ ట్యాంకుకు అంటుకోవడంతో ఒక్కసారిగా కారునుంచి పెద్ద ఎత్తున మంటలు వచ్చాయి. అందరూ చూస్తుండగానే కారు మంటల్లో కాలిపోసాగింది. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి విచ్చేసి మంటలను అదుపుచేశారు. అయితే అప్పటికే కారు పూర్తిగా దగ్ధమైంది. పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై ఆరాతీశారు. కారు ఇంజిన్ ప్రాంతంలో వైర్లు రాసుకోవడంతో వచ్చిన మంటే పెద్ద ప్రమాదానికి కారణమైనట్లు తెలుస్తోంది. కొన్ని నిమిషాల క్రితం ఐదుగురు ఆహ్లాదంగా ప్రయాణించిన కారు కొన్ని నిమిషాల వ్యవధిలో పూర్తిగా దగ్ధమై రోడ్డుపక్కన తుక్కులా చేరిపోవడం సుందరరాజ్ కుటుంబసభ్యులను కలచివేసింది.



మంటలు అదుపుచేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

ఇంతకన్నా మేలు చేసే ప్రభుత్వం ఉందా?



ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమన్వయ కమిటీ సభ్యులు

- ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమన్వయ కమిటీ కన్వీనర్ సోమచంద్రారెడ్డి

పలమనేరు: ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్లకు ఇంతకన్నా మేలు చేసే ప్రభుత్వాలుండవని అందుకే రాష్ట్ర ప్రభుత్వానికి మనమంతా అభినందనలు తెలియజేయాల్సిన అవరసం ఉందని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమన్వయ కమిటీ కన్వీనర్ సోమచంద్రారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో గురువారం ఆ సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర క్యాబినెట్ మొత్తం 63 అంశాలను ఆమోదిస్తే అందులో సింహభాగం ఉపాధ్యాయ, ఉద్యోగులు, నిరుద్యోగులకు మేలు జరిగేవే ఉన్నాయన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలూ పట్టించుకోని పెండింగ్ సమస్యలను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పరిష్కరించిందని చెప్పారు. రాష్ట్రంలో 10,115మంది కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడం గొప్ప విషయమన్నారు. సాధారణంగా పీఆర్సీ కమిటీలు ముగిసినా కొత్త పీఆర్సీ వేయని పాలన చూశామన్నారు. కానీ ఈ ప్రభుత్వం 11వ పీఆర్సీ కమిటీ కాలపరిమితి కాకముందే 12 పీఆర్సీనేయడం అద్భుతమన్నారు. వైద్యవిధానపరిషత్తులోని మూడు విభాగాల్లో మేలు జరగడంతో పాటు కొత్తగా 6,840 పోస్టులను ఇవ్వడం హర్షదాయకన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి దాని స్థానంలో జీపీఎస్‌ను అమలు చేయడం ఉద్యోగులకు గ్యారెంటీగా మేలు చేస్తుందన్నారు. ఇప్పటికీ కొందరు ఉద్యోగసంఘాల నేతలు ఓపీఎస్ అమలు చేయాలంటున్నారని ఇది పూర్తిగా కేంద్రం చేతుల్లో ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలిపారు. కొత్తగా 26 జిల్లాలు, 71 రెవిన్యూ డివిజన్లకు డీవైఈవోలను నియమించడంతో ప్రభుత్వ బడులపై అజమాయిషీ బాగుంటుందన్నారు. గత పీఆర్సీలో హెచ్‌ఆర్ 12 శాతంగా ఉండగా ఇప్పుడు దాన్ని 16శాతానికి పెంచింది ఈ ప్రభుత్వంలోనే అన్నారు. ఇంతలా మేలు చేసిన ప్రభుత్వాన్ని ఉపాధ్యాయ, ఉద్యోగసంఘాలు అభినందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. ఇన్ని రకాల మేలు జరుగుతుంటే కొన్ని పత్రికలు ప్రభుత్వంపై తప్పుడు కథకాలను ప్రచురిస్తున్నాయని వీటిని ఎవరూ పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఈ సమావేశంలో 98 డీఎస్సీ సంఘ నేతలు పట్టాభి, కుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు టీకే షణ్ముగం తదితరులు పాల్గొన్నారు.

వినాయకస్వామి సాక్షిగా పచ్చనేతల కుట్ర

- మొగిలివారిపల్లెలో టీడీపీ, తోరణాలు, జెండాల ఏర్పాటు
- రెచ్చగొట్టేలా కార్యకర్తల వెకిలిచేష్టలు
- గ్రామంలో విజయవంతంగా గడపగడపకూ మన ప్రభుత్వం



మొగిలివారిపల్లెలో ఆలయం వద్ద టీడీపీ జెండాలతో తోరణాలు కట్టిన నాయకులు

బంగారుపాళెం(యాదమరి): టీడీపీ నాయకుల ఆగడాలు రోజురోజుకూ పెచ్చుమీరుతున్నాయి. ఓటమి పాలవుతామనే భయం ఎక్కువ కావడంతో ఏమి చేయాలో దిక్కు తోచక కుట్రలకు తెరలేపుతున్నారు. ఎమ్మెల్యేలు గ్రామాల్లో తిరుగుతూ సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. దీంతో రాబోవు ఎన్నికల్లో ఓటమి ఖాయమని తెలిసిపోవడంతో టీడీపీ నాయకులు ఏదో ఒక సమస్య సృష్టించాలని, వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులను అడ్డుకోవాలని చూస్తూ చరిత్ర హీనులుగా మిగిలిపోతున్నారు.

పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు గురువారం బంగారుపాళెం మండలం మొగిలివారిపల్లెలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ విషయాన్ని తెలుసుకున్న టీడీపీ కార్యకర్తలు తమ వీధిలో టీడీపీ జెండాలు, యువగళం తోరణాలు కట్టి, పోస్టర్లు అతికించారు. మొదటగా ఎమ్మెల్యే మండల స్థాయి నాయకులు, అధికారులు అందరు కలసి మొగిలివారిపల్లె దళితవాడలో గడప గడపకూ వెళ్లి వారు ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధిని వివరించి, సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మొగిలివారిపల్లెలో గడప గడపకూ వెళ్లి ప్రభుత్వ పథకాలు చేరాయా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే, అధికారులు వెళ్తుండగా గ్రామానికి చెందిన కొందరు టీడీపీ నాయకులు గ్రామం మొదటిలో ఉన్న వినాయకస్వామి గుడి వద్దకు చేరుకున్నారు. దేవుడు అని కూడా చూడకుండా గుడి మైక్ సెట్‌లో డీటీపీకి చెందిన ప్రచార పాటలను పెట్టి రెచ్చగొట్టారు. గొడవలు జరిగేలా ప్రవర్తించారు. పోలీసులు వారించినా వారు పట్టించుకోకపోవడం గమనార్హం. గుడిలో పార్టీలకు సంబంధించిన పాటలు పెట్టడంపై కొందరు గ్రామస్తులు ప్రశ్నించడంతో వారిపై రెచ్చిపోయారు. 'ఇది మా గుడి, ఏమైనా చేసుకుంటాం.' అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. ఆలయ ప్రహరీ గోడలకు టీడీపీ పోస్టర్లు అంటించారు. గత గురువారం గుంతూరు గ్రామ సచివాలయం పరిధిలోని 170 గొల్లపల్లె పంచాయతీలో ఎమ్మెల్యే పర్యటించిన సందర్భంగా ఇళ్లకు తాళాలు వేయాలని సర్పంచ్ ప్రకాష్ హుకుం జారీ చేసిన విషయం తెలిసిందే. ఇదంతా చూస్తుంటే ఓటమి భయం పైస్థాయి నుంచి కింది స్థాయి వరకు పట్టుకుందని తెలుస్తోంది.

వినాయకుని సేవలో డీఐజీ



చిత్రపటం అందుకుంటున్న డీఐజీ అమ్మిరెడ్డి

కాణిపాకం(యాదమరి): కాణిపాక వరసిద్ధి వినాయక స్వామిని అనంతపురం రేంజ్ డీఐజీ అమ్మిరెడ్డి గురువారం రాత్రి దర్శించుకున్నారు. ఆలయ ఏఈఓ రవీంద్రబాబు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. చిత్తూరు డీఎస్పీ శ్రీనివాస్ మూర్తి, సీఐ రవిశంకర్‌రెడ్డి, ఎస్‌ఐ శ్రీనివాసరావ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలపై ఉచిత శిక్షణ

తిరుపతి రూరల్(చంద్రగిరి): గ్రామీణ యువతకు ఈనెల 15 నుంచి 13 రోజుల పాటు ఉచితంగా శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు యూనియన్ బ్యాంకు గ్రామీణ ఉపాధి సంస్థ డైరెక్టర్ సురేష్ బాబు గురువారం తెలిపారు. సీసీ కెమెరా ఇన్‌స్టాలింగ్, సర్వీసింగ్, సెక్యూరిటీ అలారమ్, స్మోక్ డిటెక్టర్లపై పురుషులకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు పూర్తి వివరాలకు ఫోన్ నంబరు 79896 80587, 63017 17672ను సంప్రదించాలని కోరారు.